

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలో పలు ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.మధుబాబు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎస్‌వి.లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని చిట్యాల భవాని ఎంటర్‌ప్రైజస్, గోపాలపురం పిఎసిఎస్‌లో తనిఖీలు నిర్వహించారు. ఎరువులకు సంబంధించి రికార్డులు, ఎరువుల నిల్వలు పరిశీలించారు. గోపాలపురం పిఎసిఎస్‌లో తనిఖీలు నిర్వహించగా రికార్డులకు భౌతిక నిల్వలకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఎరువుల అమ్మకాలను నిలిపేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ జియాలజిస్ట్ ఎం.శివకుమార్, వ్యవసాయ శాఖ అధికారి కె.ఏసుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులా హైస్కూల్ ఆవరణ

- 'మరుగు' కోసం మడుగు దాటాల్సిందే..
- గోపాలపురం జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థుల అవస్థలు



మురుగునీటిలో నుంచే రాకపోకలు సాగిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించి మెరుగైన విద్యను అందిస్తాం అని ప్రజా ప్రతినిధులు, అధికారుల ఊక దంపుడు ఉపన్యాసాలకు క్షేత్ర స్థాయిలో పరిస్థితికి పొంతనే ఉండడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలంటే విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

స్థానిక గోపాలపురం జడ్‌పి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకటే ఆవరణలో ఉన్నాయి. హైస్కూల్లో 600 మంది విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు వంద మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. చిన్న పాటి వర్షానికే పాఠశాల ఆవరణ అంతా చెరువుగా మారిపోతుంది. ఈ మురుగు నీటి మధ్యనే విద్యార్థులు విద్యనభ్యసించాల్సి వస్తుంది. గేటు నుంచి తరగతి గది వరకూ నీరు నిండిపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏడూ వర్షా కాలం వచ్చిందంటే ఇదే పరిస్థితి నెలకొంటోంది.

గత ఏడాది 'మూడు నెలలుగా ముంపులోనే 'అనే శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అప్పటి కలెక్టర్ స్పందించారు. కలెక్టర్ ఆదేశాలతో నీటిని మోటార్లతో బయటకు తోడి చేతులు దులిపేసుకున్నారు. సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించకపోవడంతో విద్యార్థులకు ఈ ఏడు పాత కష్టాలే పునరావృతమయ్యాయి. రోజుల తరబడి మురుగు నీరు నిల్వ ఉండిపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తుంది. అంతేకాకుండా దోమలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. పాఠశాల బయట ఉన్న డ్రెయినేజీలు పూడుకుపోయాయి. మరికొందరు డ్రెయినేజీలను పూర్తిగా ఆక్రమించేశారు. దీంతో వర్షపు నీరు బయటకు వెళ్లే దారి లేక నిలిచిపోతోంది. ఎదురుగానే పంచాయతీ కార్యాలయం ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోని పరిస్థితి నెలకొంది.



గేటు వద్ద నిలిచిపోయిన నీరు

టాయిలెట్స్ లేక అవస్థలు:

పాఠశాలల, కళాశాలలో కలిపి సుమారు 350 మంది బాలురు ఉన్నారు. వారికి పాఠశాలలో టాయిలెట్స్ లేవు. దీంతో వారు టాయిలెట్స్ కోసం బయటకు వెళ్లాల్సి వస్తుంది. గేటు వద్ద అడుగులోతు నీరు చేరడంతో అందులో నుంచే వారు బయటకువెళ్తున్నారు. ఈ క్రమంలో ఆ మురుగు నీటిలో పడిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. మరికొందరు ఇంటికి వెళ్లే వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.. పాఠశాల ఆవరణ ఆట స్థలం మొత్తం నీటితో నిండిపోయింది. ఆటలు ఆడుకునే పరిస్థితి కూడా లేదు. పాఠశాలలో నీరు బయటకు వెళ్లేందుకు మార్గం లేక ఈ పరిస్థితి తలెత్తుతుంది. ఒక్కసారి వర్షం వస్తే నెలలు తరబడి నీరు నిలువ ఉండిపోతుంది. స్వచ్ఛ ఆంధ్ర, ఫ్రైడే డ్రై డే అంటూ ప్రకటనలు గుప్పించే అధికారులకు, పాలకులకు ఈ పరిస్థితి కనిపించకపోవడ గమనార్హం.

డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకే...

డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పాఠశాల ఆవరణలో వర్షపు నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేదు. వర్షాకాలంలో నెల రోజుల వరకూ పాఠశాలలో నీరు నిలిచిపోతుంది.. బాలురకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు లేవు. దీంతో వారు కాలకృత్యాలకు బయటకు వెళ్తున్నారు. మురుగు నీటి నుంచే వారు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. విద్యార్థులు రోగాల బారిన పడక ముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

- పివి.పద్మావతి, హెచ్‌ఎం, జడ్‌పిహెచ్‌ఎస్, గోపాలపురం



'చలో మెడికల్ కాలేజీ' అడ్డగింత

మాజీ ఎంపీ భరత్ హౌస్ అరెస్ట్
మాజీ ఎంఎల్‌ఎ జక్కంపూడి ఇంటి వద్ద ఉద్రిక్తత
పోలీసులు అడ్డుకోవడంతో బైఠాయింపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వైసిపి రాష్ట్ర పిలుపు మేరకు రాజమహేంద్రవరంలో చేపట్టిన 'చలో మెడికల్ కాలేజీ' కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. మెడికల్ కళాశాలకు వెళ్లకుండా పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ముందుగానే పోలీసులు మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్, మాజీ ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజాల ఇళ్లకు చేరుకున్నారు. వారిని ఇళ్ల నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకుని వైసిపి నాయకులు, కార్యకర్తల పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఇరువురి మధ్య తోపులాటలు చోటు చేసుకున్నాయి. దీంతో వైసిపి నాయకులు రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు. 'చంద్రబాబు నిరంకుశ వైఖరి నశించాలి', 'జై జగన్' అంటూ నినదించారు.

ఈ సందర్భంగా భరత్ మీడియాతో మాట్లాడారు. శాంతియుత ర్యాలీని అడ్డుకోవడం చంద్రబాబు నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకురావడం చరిత్రలో సువర్ణధ్యాయమన్నారు. వీటిని చంద్రబాబు ప్రయివేటు పరం చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను అడ్డుకునేందుకు ఎంతదూరమైనా వెళ్తామన్నారు. చంద్రబాబు విధానాల వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారన్నారు. మరోపక్క ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా దాన్ని కూడా అడ్డుకునే విధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు.

జక్కంపూడి రాజా ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జక్కంపూడి రాజా ఇంటి నుంచి బయలు దేరినా వైసిపి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల్, వైసిపి అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, యువ నాయకులు జక్కంపూడి గణేష్, రాజమండ్రి పార్లమెంటరీ ఇన్‌ఛార్జి గూడూరి శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌ఎ సత్తి సూర్యనారాయణరెడ్డి తదితరులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు ఇంటి బయట రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు.



రోడ్డుపై బైఠాయించిన మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్

పి4పై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో, జిల్లా ప్రణాళిక కార్యాలయం ఆధ్వర్యంలో పి4పై జిల్లా స్థాయి శిక్షణను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ కార్యాలయ డివిజనల్ స్టాటిస్టిక్స్ అధికారి జిబి.విజయకుమార్, ఆర్‌ఎంసి కార్యదర్శి బి.శైలజావల్లీ పాల్గొని మాట్లాడారు. పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. దాతల సహకారం, కుటుంబ వివరాలు, నివేదికలు ప్రభుత్వ డేటాబేస్‌లో నమోదు అవుతాయన్నారు. నిధులు ధృవీకరించిన బ్యాంక్ ఖాతాల ద్వారా నేరుగా చేరతాయన్నారు. ప్రతి మండలం నుంచి ఇద్దరు, ప్రతి మున్సిపాలిటీ నుంచి ఐదుగురు జిఎస్‌డబ్ల్యుఎస్ సిబ్బందిని మాస్టర్ ట్రైనర్లుగా ఎంపిక చేసి, స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్చువల్ శిక్షణ అందించారు. తదుపరి దశలో జిల్లాలోని అన్ని సచివాలయాల పి4సిబ్బందికి శిక్షణ ఇవ్వడం కోసం, ప్రతి మండలం నుండి 10 మంది, ప్రతి మున్సిపాలిటీ నుండి 10 మందిని గుర్తించారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 65,248 బంగారు కుటుంబాలు గుర్తించబడగా, 5,331 మార్గదర్శులు అనుసంధానమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పలుచోట్ల వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - సీతానగరం

ముగ్గళ్లలో మంగళవారం సితానగరం పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి ఈ.ఏసురాణి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా సమాజం కూడా ఆరోగ్యవంతంగా మారుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 122 మంది మహిళలు వైద్య సేవలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెడ్డం మధురలక్ష్మి, పిఎసిఎస్ సభ్యులు గడ్డం కృష్ణ, గెడ్డం తిమ్మారావు, మట్టాడి వెంకట రమణ, కోరా రాంబాబు, సత్యం రామకృష్ణ, పెరుగు శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బిక్కవోలు : పందలపాక సచివాలయం వద్ద శుక్రవారం డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గర్భిణులు, మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు పద్మావతి, పడాల వెంకట రామారెడ్డి, పడాల సుబ్బారెడ్డి, చౌదరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : మండలంలోని మోర్తలో శుక్రవారం స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ క్యాంప్‌ను పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి.దుర్గా మహేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించారు. వైద్యులు ఆర్.ఉషాదేవి 142 మహిళలు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిశువుల కు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కిశోరబాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేంద్రబాబు, కార్యదర్శి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని న్యాయవాదుల ధర్నా

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

న్యాయవాదుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎల్‌ఎ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.పథ్వీరాజు మాట్లాడారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, రాష్ట్ర బార్ కౌన్సిల్ విఫలమైందన్నారు. న్యాయవాదుల డెత్ బెనిఫిట్ ఫండ్‌ను రూ.10లక్షలకు పెంచాలని, జూనియర్ న్యాయవాదులకు ఐదేళ్ల పాటు నెలకు రూ.10వేలు స్టయిఫండ్ ఇవ్వాలని, న్యాయవాదులకు రూ.10లక్షలు ఆరోగ్య బీమా కార్డులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అల్లంపల్లి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పెల్లూరి రమేష్ మాట్లాడుతూ మరణించిన న్యాయవాదులకు మ్యాచింగ్ గ్రాంటును విడుదల చేయాలన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఐఎల్‌ఎ రాజమహేంద్రవరం బార్ అధ్యక్షులు కొత్తూరి ఆనందకుమార్ మాట్లాడుతూ నోటరీ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని, అర్హులైన న్యాయవాదులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పరమట గణేశ్వరరావు, మర్రి బాబ్జి, రావుల సంగమేశ్వరరావు, పి.వెంకటలక్ష్మి, సురేఖ, ఆదిలక్ష్మి, వై.అశోక్‌కుమార్, బసవా కుమార్, వి.చిట్టిబాబు, కె.వి.ప్రసాద్, శ్రీధర్, న్యాయవాదులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

పూట గడవక ఆటో కార్మికుల ఇబ్బందులు

రూ.15 వేలతో ఏడాదంతా ఎలా బతకాలంటున్న కార్మికులు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సరైన బేరాలు లేక, వ్యాపారం సాగక ఆటోకార్మికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మూడు రోజులు పస్తులుంచి నాలుగో రోజు బిర్యానీ పెడతానంటే ఎలా సమంజసమని చివటం అమ్మ ఆటో యూనియన్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో తమ ఉపాధికి గండి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కడుపు కొట్టి ఏడాదికి రూ.15వేలు ఇస్తే ఎలా కుటుంబాలను పోషించుకోవాలని వారు ప్రశ్నిస్తున్నారు. ఇంతకాలం అద్దె ఆటోనో, సొంత ఆటోనో నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ వచ్చామన్నారు. కుటుంబ ఖర్చులు పోను నెలకు రూ.10 వేల నుంచి రూ.15వేల వరకూ మిగిలేదన్నారు. ఉచిత బస్సు వల్ల నెలకు రూ.10వేలు రావడమూ కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.15వేలతో ఏడాదంతా ఎలా పోషించాలని ప్రశ్నిస్తున్నారు. యూనియన్ ప్రెసిడెంట్ వీరమళ్ల అంజి మాట్లాడుతూ ఆటోల పై ఆధారపడి వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయన్నారు. స్త్రీశక్తి పథకంతో వేలాది మంది కార్మికుల ఉపాధికి గండిపడిందన్నారు. కిరాయిలు, లేక కుటుంబ పోషణ భారమై, ఇంతకాలం తిండి పెట్టిన ఆటోలను సైతం అమ్ముకొని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలను పరిశీలించి, తమకు న్యాయం జరిగేలా చూడాలని ఆటో కార్మికులు తమ్మిరిసి నరసింహ, కోరుకొండ శ్రీనివాస్, రాజమండ్రి వీరాస్వామి, మానే వీరకుమార్, జి.సత్యనారాయణ, యు.అప్పారావు, గోపిశెట్టి త్రిమూర్తులు తదితరులు కోరుతున్నారు.



బేరాల్లేక ఖాళీగా ఉన్న ఆటో డ్రైవర్లు

'ఎత్తిపోతల'కు నిధులు మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి- కొవ్వూరు

గోదావరిపై ఉన్న ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలని ఎపిఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ తిరుమల రావుకు కొవ్వూరు ఎంఎల్‌ఎ వినతిపత్రం అందించారు. శుక్రవారం అమరావతిలో ఎమ్‌డిని ఆయన కలిశారు. నియోజకవర్గంలో కుమారదేవం వేగేశ్వరపురం పైడిమెట్ట, చాగల్లు బ్రాహ్మణగూడెం ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు రూ. 31.01 కోట్లు అవసరమవుతాయని తెలిపారు. ఈ మేరకు పతిపాదనను ఎంఎల్‌ఎ ఆయనకు అందజేశారు. ఇటీవల సీఎం తాళ్లపూడి మండలం మలకపల్లి పర్యటనకు విచ్చేసిన సందర్భంలో ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్‌డికి వివరించారు. త్వరితగతన నిధులు మంజూరు చేసి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



వినతిపత్రం అందిస్తున్న ఎంఎల్‌ఎ వెంకటేశ్వరరావు

ప్రతి నెలా హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలి

ప్రజాశక్తి -కొవ్వూరు


ప్రతి నెలా క్రమం తప్పకుండా ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు శుక్రవారం ఆర్‌డిఒ రాణిసుస్మితకు వినతిపత్రం అందజేశారు. జిఒ 28 ప్రకారం ప్రతినెల 30వ తేదీ, ఫిబ్రవరి 28న ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ డేను నిర్వహించాలన్నారు. కుల వివక్ష చూపుతూ అంటరానితనం పాటించే వారు, కుల దురహంకార దాడులకు పాల్పడే వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలన్నారు. దీనిపై ఆర్‌డిఒ స్పందిస్తూ జిఒ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.

డిఎస్‌సిలో ఎంపికైన వారికి సత్కారం

ప్రజాశక్తి - సీతానగరం

ఎపియుఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 2025 డిఎస్‌సిలో ఎంపికైన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణంలో చాలా ముఖ్యమైందని, ఎంపికైన ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని పలువురు వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో శిష్ట చలపతి, రామ నగేష్, ఎం.రామకృష్ణ, ఫణిబాబు, కెఎన్‌బి.లక్ష్మి పాల్గొన్నారు. .

కార్టూ'నిజం'



2వ రోజుకు విఆర్‌ఎల ధర్నా

ప్రజాశక్తి - చాగల్లు

సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలంటూ విఆర్‌ఎలు చేపట్టిన సమ్మె 2వ రోజుకు చేరింది. తహశీల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని విఆర్‌ఎలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ విఆర్‌ఎలకు పేస్కేల్ అమలు చేయాలన్నారు. నామినీలను విఆర్‌ఎలుగా నియమించాలన్నారు. అర్హులైన విఆర్‌ఎలకు విఆర్‌ఒలుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఇతర శాఖల్లో అటెండర్, రికార్డ్ అసిస్టెంట్ వంటి పోస్టులను విఆర్‌ఎలతో భర్తీ చేయాలన్నారు.

పెరవలి : తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఎలు వరుసగా రెండో రోజు ధర్నాకు దిగారు. వారు మాట్లాడుతూ 20 ఏళ్లుగా పనిచేస్తున్న విఆర్‌ఎలకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అర్హులను విఆర్‌ఒలుగా నియమించాలన్నారు. సమ్మె కాలపు వేతనాలు ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరి ధర్నాకు విఆర్‌ఒ అసోషియన్ తరుపున ఖండవల్లి విఆర్‌ఒ వైవి.సుబ్బారావు హాజరై మద్దతు తెలిపారు.

గోకవరం : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 2వ రోజుకు చేరింది. జిల్లా విఆర్‌ఎల సంఘం అధ్యక్షులు వెంకట రమణ దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నార



గోకవరంలో ధర్నా చేస్తున్న విఆర్‌ఎలు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉద్యోగుల పిజిఆర్‌ఎస్‌ను నిర్వహించారు. పలువురి నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సస్పెండ్ అయిన ఉద్యోగులకు సంబంధించిన విచారణలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సస్పెండ్ అయిన ఉద్యోగులకు జీవన భత్యం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 28 వినతులు స్వీకరించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, డ్వామా ప్రాజెక్టు అధికారి నాగమహేశ్వరరావు, సర్వే ఉప సంచాలకుడు బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల నియంత్రణకు చర్యలు


ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రస్తుతం జిల్లాలో ప్రబలుతున్న జ్వరాలు సాధారణమైనవేనని, భయపడాల్సిన అవసరం లేదని, జ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. జ్వరా నియంత్రణ కోసం జిల్లా వ్యాప్తంగా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారన్నారు. యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్, ఇండోర్ స్పేస్ స్ప్రే వంటి చర్యలు నిరంతరం జరుగుతున్నాయన్నారు.

సిఎంను కలిసిన ఎంఎల్‌ఎ బత్తుల

ప్రజాశక్తి - సీతానగరం

రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ అమరావతిలో సిఎం చంద్రబాబును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు, ముఖ్యమైన కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రితో చర్చించారు. అర్జీలను అందజేశారు. కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూములను 22(ఎ)(1)(సి) నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు, గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. 2019-24 మధ్య కాలంలో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో జరిగిన అవినీతి, అక్రమాలపై సిఐడి విచారణ జరిపించాలని కోరారు. వరద ముంపు సమస్య దృష్ట్యా సీతానగరం మండలంలోని ములకల్లంక గ్రామాన్ని బొబ్బిలంకకు తరలించాలని కోరారు. రాజానగరం నియోజకవర్గంలో రూ.681.90 కోట్లతో సమగ్ర తాగునీటి సరఫరా పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించాలని కోరారు. 586 ఎకరాల ఆవ భూముల కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. రోడ్డు పనులను నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై సిఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఎంఎల్‌ఎ తెలిపారు.



సిఎంకు వినతిపత్రం ఇస్తున్న ఎంఎల్‌ఎ బలరామకృష్ణ

నేరాలు ఘోరాలు

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి - పెరవలి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. పెరవలి సెంటర్‌లో వాహన తనిఖీలు చేపట్టామన్నారు. పెనుమంట్ర మండలం భట్లమగుటూరుకు చెందిన మహాశివబట్టు లక్ష్మీనారాయణరాజు మద్యం సేవించి బైకు నడుపుతున్నట్టు గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి తణుకు కోర్టులో హాజరుపరిచామన్నారు. నిందితునికి న్యాయమూర్తి మూడు రోజులు జైలు విదించారనానరు.కాకరపర్రు గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి రూ.2,280 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - రౌతులపూడి

సారాను తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. రౌతులపూడి-బంగారిపేట రహదారి మధ్యలో శుక్రవారం ఎస్ఐ వెంకటేశ్వరరావు వాహన తనిఖీలు చేపట్టారు. ఎస్.పైడిపాల గ్రామంలో నివాసం ఉంటున్న కుర్రి శివప్రసాద్‌రెడ్డి అనే వ్యక్తి 30 లీటర్ల నాటు సారాను తరలిస్తూ పోలీసులకు చిక్కాడు. నిందితుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చామని ఎస్ఐ తెలిపారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రౌతులపూడి

కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తాళలేక రౌతులపూడి చెందిన ఇటంశెట్టి వెంకట సత్యనారాయణ(40) పురుగుల మందు తాగి గురువారం ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని మిర్తిపాడు సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ(ఆపరేషన్స్) జెపిబి.నటరాజన్ తెలిపారు. 33కెవి మల్లయ్యపేట - పురుషోత్తపట్నం ఫీడర్ లైన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, 33/11 కెవి మిర్తిపాడు సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామన్నారు. దీని వల్ల మిర్తిపాడు, ఉండేశ్వరపురం, ములకల్లంక, బొబ్బిల్లంక గ్రామాలకు, మిర్తిపాడు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని వ్యవసాయ బోర్లకు, ఇండస్ట్రియల్ ఫీడర్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

గోకవరం : మండలంలోని అభివృద్ధి పనుల్లో భాగంగా 11కెవి మల్లవరం లోకల్ ఫీడర్‌ను ఆర్‌డిఎస్ఎస్ పథకంలో కొత్త లైను వేసేందుకు శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గం వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని ఇఇ జెపిబి.నటరాజన్ తెలిపారు. మండలంలోని కొత్తపల్లి, కామరాజుపేట, సూదికొండ, గంగంపాలెం, ఠాగూరు ఎపాలెం, జగన్నాథపురం, మల్లవరం, భూపతిపాలెం, శివరామపట్నం, ఉమ్మెత్త గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. దీన్ని గుర్తించి సహకరించాలని వినియోగదారులను కోరారు.

నిడదవోలు : పట్టణంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారి ఎన్.నారాయణ అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి మార్కెట్ ఫీడర్ మరమ్మతులు, ట్రీకటింగ్ నిమిత్తం బస్టాండ్ రోడ్డు, జెండాల వీధి, గౌడ వీధి, రజక పేట, హరిత హాస్పిటల్ ఏరియా, అన్నపూర్ణ నగర్, బసివిరెడ్డి పేటలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పరిశుభ్రత పై అవగాహన

ప్రజాశక్తి-కడియం

పారిశుధ్యం, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ మాదిశెట్టి పద్మావతి అన్నారు. మండలంలోని కడియపులంక పంచాయతీ పరిధి వెంకాయమ్మపేటలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ పద్మావతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రతపై వ్యాస రచన, కవితలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకన్నబాబు, మార్గాని ఏడుకొండలు, గట్టి శ్రీనివాసరావు, గట్టి నరసింహమూర్తి, కంఠంశెట్టి సుబ్రహ్మణ్యం, హెచ్ఎం బ్యూలా రత్నం, ఉపాధ్యాయులు అనిత, శ్రీదేవి పాల్గొన్నారు.

అమ్మ బ్లడ్ ఆర్గనైజేషన్‌కు పురస్కారం

ప్రజాశక్తి - పెరవలి

కానూరులోని అమ్మ బ్లడ్ ఆర్గనేషన్ చారిటబుల్ ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన మోర్డ్ ఆర్గనేషన్ సంస్థ అందించే అంతర్జాతీయ శాంతి ప్రతిభ పురస్కారం దక్కింది. నాంపల్లిలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అమ్మ బ్లడ్ ఆర్గనేషన్ చారిటబుల్ ట్రస్టు తాడి రాము ఈ అవార్డును అందుకున్నారు. సంస్థ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా పలువురు రామును అభినందించారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య సేవలు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు పంచాయతీలో పారిశుధ్య కార్మికులకు శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ నిషిత ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి వైద్యులు అవగాహన కల్పించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ వైద్య పరీక్షలు జరిగాయనిపంచాయతీ కార్యదర్శి ఆలీ తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కడియంలో బోయి భీమన్న జయంతి

ప్రజాశక్తి-కడియం


భీమన్నకు నివాళులర్పిస్తున్న పలువురు ప్రముఖులు

అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన సాహిత్యంతో అహర్నిశలు కృషి చేసిన ప్రజా కవి బోయి భీమన్న అని జెవివి పర్యావరణ విభాగం రాష్ట్ర కన్వీనర్ చిలుకూరి శ్రీనివాసరావు అన్నారు. పద్మభూషణ్ బోయి భీమన్న 114వ జయంతిని శుక్రవారం జెవివి, అరసం, చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి కళాసేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా భీమన్న చిత్రపటానికి పలువరు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది తోరాటి వసంతరావు, అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గండి స్వామిప్రసాద్ మాట్లాడారు. ఆధునిక తెలుగు సాహిత్యం ద్వారా సమ సమాజ స్థాపనకు భీమన్న విశేష కృషి చేశారన్నారు. భీమన్న సాహిత్యం నేటి విద్యార్థులకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిక్కాల ఈశ్వరరావు, తమ్మిశెట్టి ప్రసాద్, ఆకుల సూర్యనారాయణ, బొర్రా రామకృష్ణ, యుటిఎఫ్ నాయకులు ఉంగరాల వీరభద్రరావు, ఆకుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల అందజేత

ప్రజాశక్తి- నల్లజర్ల


విద్యార్థులు, ఉపాధ్యాయులతో కాంతకుమారి

దూబచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984-85 విద్యాసంవత్సరం 10వ తరగతి విద్యార్థి ప్రస్తుతం గుండుగొలనులో గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ముత్యం కాంతకుమారి రూ.15వేలు విలువ చేసే క్రీడా దుస్తులను శుక్రవారం అందించారు. ఆమె తల్లిదండ్రులు డేవిడ్, సరోజినీల జ్ఞాపకార్థం వీటిని అందించానని ఆమె తెలిపారు. విద్యార్థులు సర్వతో ముఖాభివద్ధి సాధించాలని క్రీడల్లో కూడా చక్కగా రాణించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. గతంలో పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్, ఇన్వర్టర్‌ను అందించామన్నారు. పాఠశాల అవసరాలకు ఇతోధికంగా సహాయం చేస్తున్న కుమారిని, 1984-85 బ్యాచ్ విద్యార్థులను హెచ్ఎం బి.సుమతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు బొందల శ్రీనివాసరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సకాలంలో బ్యాంకు రుణాలు అందించాలి

ప్రజాశక్తి - గోపాలపురం


బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న సిఐ, ఎస్ఐ

ప్రజలకు, రైతులకు, సంబంధించి బ్యాంకు రుణాలు సమయానికి అందించాలని దేవరపల్లి సిఐ బి.నాగేశ్వరనాయక్, ఎస్ఐ పి.మనోహర్ సిఎస్‌బి యాజమాన్యానికి సూచించారు. శుక్రవారం గోపాలపురంలో సిఎస్‌బి బ్యాంకు నూతన శాఖను వారు ప్రారంభించారు. వినియోగదారులతో గౌరవంగా వ్యవహరించాలన్నారు. సిఎస్‌బి క్లస్టర్ హెడ్‌లు షేక్ రాజా, శ్రీహరి మాట్లాడుతూ తమ బ్యాంకు 1920లో కేరళ రాష్ట్రం త్రిస్సూర్‌లో ప్రారంభమైందన్నారు. ఆర్‌బిఐ గైడ్ లెన్స్‌ను అనుసరించి అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకుగా విస్తరించిందన్నారు. దేశంలో 950 శాఖలు ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో 135 శాఖలు ఉన్నాయన్నారు. 15 రకాలు బ్యాంకింగ్ సేవలను అందిస్తామన్నారు.రిటైల్ బ్యాంకింగ్, బంగారం పై రుణాలు, ఆస్తులు పై రుణాలు, వ్యక్తిగత రుణాలు, గృహ రుణాలు, వ్యవసాయ రుణాలు, కరెంట్ ఖాతాలు, పొదుపు ఖాతాలు, మోటర్ వాహనాలకు లోన్స్, వ్యాపార రంగాలకు, సీనియర్ సిటిజన్స్‌కు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, లాకర్లు వంటి సేవలు అందుతాయన్నారు. తక్కువ వడ్డీకి రుణాల అందిస్తామన్నారు. తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌బి సిఆర్ఒ మరీదు బాలగంగాధర్, రఘురాం, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఎంఇఒలుగా స్కూల్ అసిస్టెంట్ల నియామకం తగదు

ప్రజాశక్తి-కాకినాడ

ఎంఇఒ పోస్టుల్లో స్కూల్ అసిసెంట్లను నియమించడం తగదని ప్రధానోపాధ్యాయ సంఘం ఖండించింది. శుక్రవారం అర్బన్ ఎంఇఒ కార్యాలయంలో జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు మేడిశెట్టి కూర్మారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో హెచ్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెవ్వూరి రవి తదితరులు మాట్లాడారు. మండల విద్యాశాఖ అధికారులు, ఉప విద్యాశాఖ అధికారుల ఖాళీలలో ఇన్చార్జిల నియమాకానికి సంబంధించి అధికారులు ద్వంద్వ విధానాలను అవలంబిస్తున్నారని, ఉప విద్యాశాఖ అధికారులను నియమించేటప్పుడు డివిజన్ సీనియారిటీ, మండల విద్యాశాఖ అధికారులను నియమించేటప్పుడు జిల్లా సీనియారిటీని పరిగణలోకి తీసుకోవడాన్ని తప్పు పట్టారు. కేవలం నోటిమాట ద్వారా ఉత్తర్వులను జారీ చేయడాన్ని తప్పు పట్టారు. స్కూల్ అసిస్టెంట్లను ఇన్చార్జిలుగా నియమించడం వల్ల పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెచ్ఎం సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్, నాయకులు సివివి.సత్యనారాయణ, పి.పుల్లయ్య, సాయిమోహన్, భాస్కర్ పాల్గొన్నారు.


కాలనీలో చేరిన నీరు

తొర్రిగడ్డ కాలువ నీరు వృథా

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలం చిన కుండేపూడి గ్రామంలో చీపురుపల్లి వెళ్లే రోడ్డుపైకి తొర్రిగడ్డ కాలువ నీరు వృథాగా పారుతోంది. ఈ సాగునీరు పంట పొలాలకు వెళ్ళకుండా వీధుల గుండా ప్రవహిస్తూ నిరుపయోగంగా పోతోంది. ఇరిగేషన్ అధికారులు ఈ సమస్యను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో సాగునీటి కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అటువంటి పరిస్థితుల్లో కాలువ నీరు ఇలా వృథాగా పోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.


రోడ్డుపై పారుతున్న నీరు

దళిత రణభేరి జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

దళిత రణభేరిని జయప్రదం చేయాలని బిఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ బత్తిన ఆశీర్వాదం పిలుపునిచ్చారు. దళితులపై దాడిని ఖండిస్తూ ఈ నెల 24న విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న దళిత రణభేరి ధర్నాకు సంబంధించిన కరపత్రాలను బిఎస్‌పి నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ బత్తిన ఆశీర్వాదం మాట్లాడారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగిపోయాయన్నారు. దళితుల పక్షాన నిలబడి పోరాడే పార్టీ బిఎస్‌పి మాత్రమేనన్నారు. దళితుల్లో చైతన్యం నింపి కూటమి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పడానికి బిఎస్‌పి సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో దళితులు కూటమి పాలనలో భయంగా బతకాల్సి వస్తుందన్నారు. ఏ రోజు ఏ దళిత పేటపై దాడి జరుగుతుందో తెలియక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతకాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 24న జరగబోయే దళిత రణభేరికి మండలంలోని బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అంబేద్కర్ వాదులు, దళిత సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లాబత్తుల సత్యనారాయణ, మర్రి మహాలక్ష్ముడు, డొల్లా జాషువా, నూకపెయ్యి ప్రసన్నబాబు, మేళం చంటి, గొల్ల ధనరాజు, రాయుడు సువర్ణరాజు, తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు : బిఎస్‌పి ఆధ్వర్యంలో ఈనెల 24న విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే దళిత రణభేరి ధర్నాను జయప్రదం చేయాలని బిఎస్‌పి నాయకులు కోరారు. ఈ మేరకు కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. బిఎస్‌పి నియోజకవర్గం అధ్యక్షుడు బయ్యే మునీంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు పెరిగాయన్నారు. ఈ దాడులను అరికట్టాలన్నారు. ఈనెల 24న జరగబోయే దళిత రణభేరిని విజయవంతం చేయాలని దళితులకు పిలుపునిచ్చారు.

ప్రకటన

తెలి అరుణ్‌కుమార్, S/o. తెలి సత్తిరాజు, కరణంగారి వీధి, 1వ అడ్డ వీధి, సాంబశివరావుపేట, రాజమండ్రి, తూ॥గో॥ జిల్లాలో నివసిస్తున్న నాకు రాజమండ్రి కరణంగారి వీధి, సాంబశివరావు గారి పేట, 1వ అడ్డ వీధిలో డో.నెం. 20-16-23/1, **దస్తావేజు నెం. 479/1969** నెంబరు గల ఆస్తి ఉమ్మడి ఆస్తి అయి ఉన్నది. సదరు ఆస్తిలో నాకు సగభాగం ఉన్నది. సదరు ఆస్తి నాకు తెలియకుండా మా అన్నగారు అయిన తెలి మల్లేశ్వరరావు ఇతరులకు అమ్ముజూపుతున్నట్లుగా నాకు తెలియ వచ్చినది. ఇందు మూలంగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, సదరు ఆస్తి నాకు తెలియకుండా ఎవరైన కొనుగోలు మరియు తనఖాలు చేసిన నష్టపోవుదురు మరియు నేను తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ కేసులకు బాధ్యులగుదురు అని ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

__షెడ్యూలు:__ తూ॥గో॥జిల్లా, రాజమండ్రి, సాంబశివరావుపేట, 1వ అడ్డవీధి, డో.నెం. 20-16-23/1, దస్తావేజు నెం. 479/1969, Dt. 9-2-1969, రాజమండ్రి సబ్‌రిజిష్టర్ గారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన చ॥గ॥ 79-6-00, చ॥మీ॥ 66-61.

తెలి అరుణ్‌కుమార్
రాజమండ్రి రాజమండ్రి
20-9-25 సెల్:9030286196

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ
__M.V.O.P. No. 52/2025__

__Between:__
ఉరిగిటి సూర్య నాగమణి, వగైరాలు -పిటీషనర్స్
AND
గుబ్బల రాంబాబు, వగైరాలు -రెస్పాండెంట్స్

__R-2:__ వై.సుజాత, W/o. వై.పల్లయ్య, వయస్సు 40 సం॥లు, డో.నెం. 22-11, కుమ్మర వీధి, వేట్లపాలెం గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.
(మోటార్ సైకిల్ యజమాని బేరింగ్ నెం. AP 05 DK 0134)

పై నెంబర్ పిటిషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా సమన్సు పంపినప్పటికి తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు సమన్లు అమలు నిమిత్తం **ది. 03-10-2025వ తేదీన** వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ జేయగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(By Court Order)
K.V.BHADRA RAO
K.SRIVANI
K.S.CHANDRA RAO
Advocates, Kakinada
Cell: 9440177063

IN THE COURT OF THE HONBLE SENIOR CIVIL JUDG AT PITHAPURAM
I.A.No 423/2023. in O.S.No. 318/2017

Between:-
Komakula Ramalakshmi **-Petitioner / Plaintiff**
and
Bandarau Sathiveerraju and other's **Respondents/Defendants**

To
R19) Katta Krishna Kumari w/o Katta Nageswaras and Dlo Udatha Satyanarayana, Aged 42 years Rlo Rajamahedaravaram

పై నెంబరు పిటిషనులో 19వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం I.A. No. 423/2023. in O.S.No. 318/2017,లో ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.06-10-2025** సం॥తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Pasupuleti S.V.S.Bhushanam
Advocate,Kakinada
Cell.9948271983

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
O.S. No.65/2024

Between:
Inuganti Rangababu ...Plaintiff
and
Konada Dhanalakshmi & others ...Defendants

To: Defendants:
1: Konada Dhanalakshmi, W/o. Ravi Shankar, Emplyee, D.No.70-170, Raveendra Nagar, Kakinada.
2: Manthena Annapurna, W/o. Ramaraju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.
4: Manthena Sahit Varma, S/o. (Late) Mathena Satya Venkata Suryanarayana Raju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.

పై నెంబరు దావాలో 1, 2, 4వ ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **22-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.146/2024, I.A.No.145/2024 in O.S. No.65/2024

Between:
Inuganti Rangababu ...Petitioner/Plaintiff
and
Konada Dhanalakshmi & others ...Respondents/Defendants

To: Respondents:
R1: Konada Dhanalakshmi, W/o. Ravi Shankar, Emplyee, D.No.70-170, Raveendra Nagar, Kakinada.
R2: Manthena Annapurna, W/o. Ramaraju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.
R4: Manthena Sahit Varma, S/o. (Late) Mathena Satya Venkata Suryanarayana Raju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.

పై నెంబరు పిటిషన్స్‌లో I.A.No.146/2024, I.A.No.145/2024లలో 1, 2, 4వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**22-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF THE HONBLE SENIOR CIVIL JUDG AT PITHAPURAM
I.A.No 423/2023. in O.S.No. 318/2017

Between:-
Komakula Ramalakshmi **-Petitioner / Plaintiff**
and
Bandarau Sathiveerraju and other's **Respondents/Defendants**

To
R19) Katta Krishna Kumari w/o Katta Nageswaras and Dlo Udatha Satyanarayana, Aged 42 years Rlo Rajamahedaravaram

పై నెంబరు పిటిషనులో 19వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం I.A. No. 423/2023. in O.S.No. 318/2017,లో ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.06-10-2025** సం॥తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Pasupuleti S.V.S.Bhushanam
Advocate,Kakinada
Cell.9948271983

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.669/2024, I.A.No.670/2024 in O.S. No.65/2024

Between:
Inuganti Rangababu ...Petitioner/Plaintiff
and
Konada Dhanalakshmi & others ...Respondents/Defendants

To: Respondents:
R1: Konada Dhanalakshmi, W/o. Ravi Shankar, Emplyee, D.No.70-170, Raveendra Nagar, Kakinada.
R2: Manthena Annapurna, W/o. Ramaraju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.
R4: Manthena Sahit Varma, S/o. (Late) Mathena Satya Venkata Suryanarayana Raju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.
R8: Kolati Rajasekhar, S/o. Bhairava Swamy, D.No.70-17-26/9, RTO Office Road, Sasikanth Nagar, Kakinada.

పై నెంబరు పిటిషన్స్‌లో I.A.No.670/2024, I.A.No. 669/2024లలో 1, 2, 4, 8వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**22-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

పేరు మార్పు ప్రకటన

కాకినాడ రాగంపేట 18-13-31/సి నెంబర్ గల ఇంటిలో నివసిస్తున్న మందపల్లి సూర్యప్రకాష్ లక్ష్మీనారాయణమ్మ ల కుమారుడు **మందపల్లి బాబు** పేరును **మందపల్లి నవదీప్** గా మార్చుకోవడం జరుగుతుంది.

మందపల్లి నవదీప్
డోర్ నెంబర్ 18-13-31/సి
రాగంపేట, కాకినాడ, కాకినాడ జిల్లా
సెల్: 9573254874

దస్తావేజులు పడిపోయినవి

అనకాపల్లి జిల్లా, నాతవరం మండలం, నాతవరం గ్రామ కాపురస్తులు అయిన కోళ్ళ పెద్దబ్బాయి అనే పోతురాజు, తండ్రి: చిట్టబ్బాయి అనే సూర్యనారాయణ, రౌతులపూడిలో ఉన్న భూమి తాలూకా దస్తావేజు నెం. 701/2010 మరియు 1166/2003 నంబరు గల ఒరిజినల్ దస్తావేజులు ఇంటి నుండి రౌతులపూడి మెయిన్‌రోడ్డుకి జిరాక్స్ నిమిత్తం బైక్‌పై వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఇవి ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కోళ్ళ పెద్దబ్బాయి అనే పోతురాజు
నాతవరం గ్రామం, నాతవరం మండలం,
అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్: 9652409176

పుట్టినతేదీ ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను పెందుర్తి కమలాక్షి అలియాస్ కోయ కమలాక్షి, తండ్రి: పెందుర్తి సూర్యారావు, లేటు తల్లి పెందుర్తి పాపాయమ్మ, లేటు, ఇంటి నెం. 1-30, వెంకటాయపాలెం, గోపాలపురం మండలం, లోగడ పశ్చిమగోదావరి జిల్లా, ఇప్పుడు తూర్పుగోదావరి జిల్లాకు చెందినదంపతులకు ది. 06-03-1960వ సం॥ములో 3వ సంతానం కుమార్తెగా జన్మించి ఉన్నాను. ఈ తేదీ నా యొక్క స్కూల్ స్టడీ సర్టిఫికెట్ ననుసరించి ధ్రువీకరించబడినది. ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న నేటి నుండి 7 రోజుల లోపుగా కొవ్వూరు ఆర్డీవో, గోపాలపురం తహశీల్దారు, వెంకటాయపాలెం గ్రామపంచాయతీకి గాని తెలియజేయగలరు.

పెందుర్తి కమలాక్షి అలియాస్ కోయ కమలాక్షి
C/o. పెందుర్తి సత్యన్నారాయణ
డోర్ నెం. 1-30, వెంకటాయపాలెం గ్రామం
గోపాలపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 9110785150, 9440886010

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామం, శ్రీనివాస నగర్, డోరు నెం. 4-107/5ఎ రు కాపురస్తులు కోడి అంజనీకుమార్ గారి భార్య **కోడి నాగలక్ష్మి రాజమణి** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 13-06-2019 తేదీన కాకినాడ కాపురస్తులు కాకి త్రివేణి గారి వద్ద నుండి కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం. 2238/2019 (SRO, సర్పవరం) కు సంబంధించిన లింకు దస్తావేజు **ది. 18-09-2014 తేదీ గల దస్తావేజు నెం. 4320/2014** (SRO, సర్పవరం) ను ది. 01-9-2025వ తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి సర్పవరం సెంటరులో గల జిరాక్సు షాపునకు తీసుకొని వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున పైన ఉదహరించిన లింకు దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కోడి నాగలక్ష్మి
W/o. అంజనీకుమార్, డో.నెం. 4-107/5ఎ
శ్రీనివాస నగర్, వాకలపూడి గ్రామం
కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9603857754

పత్రికా ప్రకటన


కీ॥శే॥ నెల్లి రాముడు (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, ఎన్.కొత్తపల్లి గ్రామపంచాయతి, గరువుపేట, డో.నెం. 6-42 కాపురస్తులు నెల్లి రాముడు, S/o. పల్లయ్య గారి కుమారుడు నెల్లి రాజ్‌కుమార్ ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా తండ్రి **నెల్లి రాముడు గారు** ఎన్.కొత్తపల్లి పంచాయతీ, గరువుపేట గ్రామంలో మా ఇంటి వద్ద 31-10-2022 సం॥రంలో మరణించారు. వీరి మరణం ఎన్.కొత్తపల్లి గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: నెల్లి రాజ్‌కుమార్
S/o. నెల్లి రాముడు (లేటు), డోర్ నెం.6-42,
ఎన్.కొత్తపల్లి, గరువుపేట గ్రామం,
ఉప్పలగుప్తం మండలం, సెల్: 9640356759

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
__E.P. No. 92/2016, O.S. No. 124/2014__

__Between:__
అరిగెల వీర వెంకట ప్రసాద్ *...DHr*
మరియు
చిక్కం కృష్ణవేణి *...JDr*

__వేలం ప్రకటన__

ఈ నెంబరు పై దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తిని **ది. 06-10-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** నుండి పై కోర్టులో వేలం వేయుదురు. కావున సదరు వేలం పాటలో పాల్గొనదలచినవారు DHr గారి అడ్వకేటు గార్ని గాని, శ్రీ కోర్టు వారి అమీనా గార్ని గాని సంప్రదించి వేలం పాట షరతులు తెలుసుకోగలరు.

__వేలం ఆస్తి వివరం__

తూ॥గో॥జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఉప్పలగుప్తం మండలం, అమలాపురం SRO లో చేరిన నంగవరం గ్రామపంచాయతీ మరియు సదరు గ్రామంలో గల రి.స. నెం. 3/1 (ప్రస్తుతం 3/1బి)లో పూరా య. 3.38 ట్లులో పడమర వైపు య. 0.55 ట్లులో పడమర వైపు య. 0.15 ట్లు జిరాయితీ మెర్క భూమికి హద్దులు.

తూర్పు: యాళ్ళ దొరబాబు గార్కి ది. 30-4-2005 న క్రయపర్చిన భూమి. **దక్షిణం:** ఇరిగేషన్ బోది. **పడమర:** నాగిరెడ్డి దుర్గారావు గారి భూమి. **ఉత్తరం:** గుర్లింక వీరాస్వామి గారి భూమి. ఈ పై హద్దుల మధ్య గల య. 0.15 ట్లు జిరాయితీ భూమి, ఫలవృక్షములు మరియు ఈజిమెంటు హక్కులు సర్వం సహా.

__DHr గారి కిమ్మత్తు: రూ. 52,500/-__

G.S.NAIDU
Advocate, Amalapuram
Cell: 9440925462, 9110557866